
# తప్పు తమాప

రచన:
'శ్రీవత్స'




ఇది బృంధావనమూ కాదు. ఆమె రాధా కాదు. ఆమె అనూరాధే. అయినా, ఆమెకు కోపంవచ్చింది. అసలు అనూరాధ అందరి అర్ధాంగులలా అనవసరంగా అలుక వహించదు కాని, యిటీవల అడపాదడపా కొంచెం ముభావంగా మరికొంచెం మూకీభావంగా వుంటూ వచ్చింది.

ప్రత్యేకం ఆరోజు ఆమెపుట్టిన రోజు. భూషణరావు పనిబడా బజారునుండి ఖిలువైన సిల్కుచీరె కొనుక్కొని ఇంటికి తీసుకవచ్చాడు, అపార్శెలు ఆవిడ చూడను గూడా చూసింది. అయినా, ఆమె యింకా కోపంగానే వున్నది. అందరినీ పిలిచి ఒక్కసారి తనకున్న నగలను వేసికొని మురిసిపోయి సిల్కుచీరె సింగారించే అనూరాధ అకారణంగా అలుక బూనింది.

"అనూరాధా. నా అపరాధం యేమిటో చెబుతే తప్పు సరిదిద్దుకొంటాను. అంతేగాని అనవసరంగా నీవు బాధపడి నన్నూ బాధించటం యేమి సాధించాలని?"

అయినా, అనూరాద పలుకలేదు, ఉలుకలేదు.

"అనూ, నీకు పుణ్యముంటుంది, నన్ను అనవసరంగా వేధించక అసలు నీ కోపానికి కారణం చెప్పు"

"ఏమండీ, చేసేదంతా చేస్తూ నంగనాచితుంగ బుర్రలా మాటాడుతా రెందుకండీ"

"ఏమిచేసానంటావు యింతకూ?"

"చేసిన వారికి తెలీదా ఆమాత్రం!"

"తెలీకనేగదా. నిన్ను వేడుకోవటం'

"అవును, మగవారి మాటలను నమ్మకూడదని అన్నది అందుకే. అవసరం తీరిందాకా కాళ్లవేళ్లా బడతారు. తరువాత చీమకన్నా దోమకన్నా హీనంగా చూస్తారు. అంతేగా?"

"ఆరి దేముడా! గ్రంథంకన్నా పీఠిక దీర్ఘమయింది లావుంది. అసలు విషయం చెప్పకుండా యీగొడవంతా దేనికి?"

"అవునులెండి! తమకు అంతా గొడవలాగానే అనుపిస్తోంది కట్టుకొన్న భార్యను చంపాలని చూసే కఠినాత్ములకు అంతకు మించి యేమి మంచి బుద్ధి వుంటుంది?"

"అదేమిటి అనూ? అలానన్ను అనరానిమాటలన్నీ అని బాధపెడుతావు? నేను నిన్ను యెంత మిన్నగా ప్రేమిస్తున్నదీ నీకు తెలీదూ? నీవేనా సర్వస్వం అని మురిసిపోతున్నానే?"

"అందుకనే చంపాలని చూస్తున్నారు. నేనుచస్తే హాయిగా మీ ప్రేయసితో కులుకవచ్చుని. పువ్విళ్లూరుతున్నారు. నాకు తెలీదంటారా?"

"ఏమిటి అనూ యిదంతా వివరంగానన్నా చెప్పి. లేకపోతే తప్పని వప్పుకోనన్నా ఒప్పుకో"

"ప్రతిరాత్రి లేకపోతే యేమిటండీ మీకా కలవరింతలు సుందరీ, సుందరీ అని గదిలో కూర్చుని యేమిటండీ ఆరాగాలు. ఎవరాసుందరి? దానికీ మీకు యెన్నాళ్లనుండి సంబంధం, దాచకుండా నిజం చెప్పండి" భూషణరావుకు విపరీతంగా నవ్వు వచ్చింది. బిగ్గరగా నవ్వసాగాడు.

"నవ్వి తప్పించుకోవాలని చూస్తే గాదు. అసలు రహస్యం చెబుతారా చెప్పరా?" అనూరాధ ఆమాయకత్వానికి అతనికి జాలివేసింది.

"పిచ్చిపిల్లా! నిన్నునేను యెన్నటికి మరువను నీకు అన్యాయం చేయను. సుందరి నాకావ్య సుందరి. నేను వ్రాస్తూన్న కావ్యానికి నాయిక, ఆగ్రంథం రచిస్తూ ఆతన్మయత్వంలో అపద్యాలు ఆలాపిస్తూవుంటాను. అవే విషయాలు స్మరిస్తూ పడుకొంటాను. అందువల్ల కలలో నేనూ సుందరీ, సుందరీ అని కలవరించితే కలవరించి వుండవొచ్చు, అంతమాత్రాన నీవు యిలా అపోహపడటంచాలా అన్యాయం సుమా" అని మందలించాడు.

"ఏమండీ మోసం అనేది యెల్ల కాలమూ సాగదు. మీరు నటిద్దామని అనుకొన్నా ఒక్కొక్కప్పుడ . మీ మనో భావాలకు అనుగుణంగానే జరుగుతూ వుంటాయి మీరు చేసే చేష్టలు కూడాను."

"ఇంతకూ నీవనేది యేమిటి?"

"నేనువేరే యేమనాలి ఇదుగో, యింత కన్నావేశీరుజువు యేమికావాలి మీరునా చావు కోరుతున్నార రెందుకు" అంటూ అనూరాధ ఒకపొట్లాన్ని తెచ్చి భూషణరావు ముందు వుంచింది. దాని మీద "ఎలుకలమందు" అని పెద్దపెద్ద అక్షరాలతో వ్రాసివుంది

"ఏమండీ! యిదుగో పుట్టినరోజు కానుక అని ఎలుకలమందు పొట్లాన్ని తెచ్చి యిచ్చిన భర్తను ఏమని అనాలి మాట్లాడరేం? జవాబు చెప్పండి" అని -రాధ అలుకకు అసలుకారణం యిప్ప టికి అర్థం అయింది. కాని, భూషణ రావుకు యీ వింత మాత్రం యేమా త్రమూ అర్థం అవలేదు. తను చమన్ లాల్ అంగడిలో అరవై రూపాయిలు పెట్టి సిల్కు చీరెకొన్నాడు. పొట్లం చేతులారా తీసికొన్నాడు. అయితే, యీ ఎలుకల మందు పొట్లం తనుయెలా తెచ్చాడు? ఇది తమాషాగానే వున్నదే

ఇందులో యేదోపొరబాటు జరిగింది అనూ. నేను నిజంగా నీకోసం సిల్కు చీరె కొన్నాను. ఈ పొట్లం సంగతి యిప్పటి వరకు నాకు తెలినే తెలీదు."

"అయితే మీకు తెలీకుండా మీ చేతుల్లోకి యీ పొట్లం యెలావచ్చిందం టారు? ఏదోచెప్పి తప్పించుకోవాలని చూస్తున్నారు. అసలు మనసులోవున్నది బైటపడినందుకు బాధ పడుతున్నారు కాబోలు. ఎందుకు లెండి యీ పీడ త్వరలోనే విరగడ అయితుంది. అప్పుడు హాయిగా.

"అంటూ వెక్కి వెక్కి యేడ్వ సాగింది అనూరాధ.

"అనూ, నీకు పుణ్యం వుంటుంది వూరుకో .."

"సార్, యిదేనా భూషణరావుగారి యిల్లు" అంటూ ఒక యువకుడు లోనకు ప్రవేశించాడు తలుపు త్రోసి కొంటూ.

"అవును నేనే భూషణరావును. తమకు యేమికావాలి?"

"నాపేరు రవీంద్రనాథ్. తమరు యివాళ ఆనందభవన్‌కు కాఫీ త్రాగేం దుకు వచ్చారా?"

"ఆ...అవును వచ్చాను. ఏం?"

"ఆ...ఏమీలేదు. ఈ పొట్లం తమరి దేనా?" అంటూ ఆ యువకుడు జేబులోనుండి ఒక పొట్లం తీసి యిచ్చాడు. అదివిప్పి చూస్తే అందులో భూషణరావు కొన్న సిల్కుచీరె అవు పించింది.

"క్షమించండి ఈ పొట్లం మీదగ్గరకు యెలా వచ్చింది?"

"ఆనందభవన్‌కు కాఫీ త్రాగేందుకు వెళ్లాను మధ్యాహ్నం, మీరు కూడా నేను కూర్చొన్న టేబిల్ దగ్గరే కూర్చొ న్నారు నేను ఒక ఎలుకల మందు పొట్లం కొన్నాను మా యింట్లో ఎలుకలు ఎక్కువగా వున్నాయి లెండి. రెండు పొట్లాలు ఒకే పరిమాణంలో వుండటం వల్ల పరాకున ఒకరిది ఒకరంపుచ్చు కొని వెళ్లిపోయాం, నేను యింటికి వెళ్లి తీరా పొట్లంచూస్తే సిల్కుచీరె అవుపిం చింది. అదృష్ట వశాత్తు బిల్లులో మీ చిరునామా వుండటంవల్ల దాన్ని మీ యింటికి చేర్చగలిగాను దయ యుంచి..."

"ఇదుగోండి మీ పొట్లం" అంటూ అనురాధ లోపలకు వెళ్లి ఆ ఎలుకల మందును తెచ్చి అతనికి యిచ్చింది.

"సెలవు యిప్పించండి" అంటూ లేచాడు ఆతడు.

"అరే కొంచెం కాఫీ అన్నాత్రాగి వెళుదురుగాని నాతుమీరు చాలా..."

అనూరాధ మధ్యలో అందుకొన్నది ఇవాళ నాపుట్టిన రోజు పండుగలెండి, సమయానికి నాకానుక అంద జేసారు. చాలా థాంక్స్"

"ఓ దానికేముంది లెండి పొరబాటు నేది మెవరికన్నా వస్తుంటుంది కాఫీ త్రాగి ఆయువకుడు బైటకు జారు కొన్నాడు.

"అమ్మయ్యా, దేముడుగా వచ్చినా ప్రాణంకాపాడా మహానుభావుడు. ఇప్పటికన్నా తప్పెవరిదో తెలిసిందా?"

"ఆ...మీదే. లేకపోతే యింట్లో అన్నీ వున్నాయి అని తెలిసి మళ్లీకాఫీ హొటలు కెందుకు వెళ్లాలి?"

"అయితే తప్పుకు శిక్షవిధించు" అంటూ భూషణరావు అనూరాధను దగ్గరకు తీసికొన్నాడు. ★

---


# సిప్లినో

దీని సేవవలన తీరునట్టి వ్యాధులు మేహ పొడలు, మేహ వ్రణం, మేహ వాయువు, మేహ జ్వరం, నలుపు, తెలుపు, ఎరుపు, మేహములు, గ్రంధి తీట, గుంటపుండ్లు, నయముకాని వ్రణ ములు, కంఠమాల, తొడలో కలుగునట్టి అరటి పూవువంటి గడ్డలు, తామర, తిమ్మిర వాయువు, మేహ పగుళ్లు, శుక్ల మూత్రము, మధుమేహము ఇటువంటి సకల వ్యాధులను గ్యారంటీగా గుణ పరచును. స్త్రీ పురుషులు వాడవచ్చును. 20 పూటలమందు రూ. 3=50 న పై.

ధనలక్ష్మి అండ్ కో.,

త. పె. నం. 1376, మద్రాసు-1.